RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 02 సంచిక 462 మంగళవారం 10 జూన్ 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana

## ఉగ్రవాదాన్ని ఆపే వరకు చర్చలు ఉండవ్

**సింధూ జలాలపై పునఃపరిశీలించాలంటూ పాక్ అభ్యర్థన తోసిపుచ్చిన భారత్**



సింధూ జలాల ఒప్పందం నిలిపివేత కారణంగా నీటి కటకట ఏర్పడుతుండటంతో పాకిస్థాన్ కాళ్ల బేరానికి వస్తోంది. ఖరీఫ్ సీజన్‌లో నీటి కష్టాలు తీవ్రమయ్యే అవకాశం ఉండటం వల్ల సింధూ జలాలపై నిర్ణయాన్ని పునః సమీక్షించుకోవాలని మరోసారి భారత్‌ను కోరింది. పాక్ అభ్యర్థనను భారత్ తోసిపుచ్చింది.

## అమెరికాలో అమానుషం..

**భారతీయ విద్యార్థిని ఎయిర్‌పోర్ట్‌లో నేలకేసి నొక్కి చేతులకు సంకెళ్లు**



# బియ్యానికి తెలంగాణ... బ్రాండ్




## ఓపెన్ మార్కెట్‌లో తెలంగాణ బ్రాండ్ బియ్యం

పౌరసరఫరాల సంస్థ సన్నాహాలు

సూపర్ మార్కెట్లు, కిరాణా, రేషన్ షాపులలో అందుబాటులోకి

మిగులు సన్న వడ్లపై దృష్టి

ఓపెన్ మార్కెట్లో విక్రయానికి ప్రణాళికలు



> మిగులు ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి నాణ్యమైన బియ్యంగా 'తెలంగాణ బ్రాండ్' పేరుతో మార్కెట్లోకి విడుదల చేయాలని డిసైడ్ అయింది. ముఖ్యంగా బీపీటీ, ఆర్ఎన్ఆర్, జై శ్రీరాం వంటి అధిక డిమాండ్ ఉన్న సన్నబియ్యం రకాలను మిల్లింగ్ చేసి విక్రయించాలని డిసైడ్ అయ్యారు. ప్రస్తుతం ఈ రకం బియ్యాన్ని పౌరసరఫరాల సంస్థ ప్రత్యేకంగా నిల్వ చేసింది.వానాకాలం, యాసంగి సీజన్లలో తెలంగాణలోని కొనుగోలు కేంద్రాలకు భారీ మొత్తంలో సన్నధాన్యం చేరింది. వానాకాలం వడ్లతో వచ్చిన బియ్యాన్నే 'తెలంగాణ బ్రాండ్' పేరుతో విక్రయించనున్నట్లు పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలిపారు.

హైదరాబాద్, జూన్ 9, తెలంగాణలో సన్న వడ్ల దిగుబడి అధికంగా ఉంది. దీంతో రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. 'తెలంగాణ బ్రాండ్' పేరుతో నాణ్యమైన బియ్యాన్ని మార్కెట్లో విక్రయించాలని డిసైడ్ అయింది. బీపీటీ, ఆర్ఎన్ఆర్, జై శ్రీరాం వంటి రకాలు మిల్లింగ్ చేసి సొంత బ్రాండ్‌తో విక్రయించాలని యోచిస్తోంది. సూపర్ మార్కెట్లు, కిరాణా, రేషన్ షాపులలో కూడా వీటిని అందుబాటులో ఉంచనున్నారు. ఏపీఎల్ కార్డుదారులకు మార్కెట్ ధర కంటే కాస్త తక్కువకే ఈ బియ్యాన్ని విక్రయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.తెలంగాణలో రాష్ట్ర అవసరాలకు మించి సన్న వడ్లు ఉత్పత్తి అవుతుండటంతో.. మిగులు ధాన్యాన్ని వినియోగించుకోవడానికి పౌరసరఫరాల సంస్థ వినూత్న ప్రణాళికతో ముందుకొచ్చింది. మిగులు ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి నాణ్యమైన బియ్యంగా 'తెలంగాణ బ్రాండ్' పేరుతో మార్కెట్లోకి విడుదల చేయాలని డిసైడ్ అయింది. ముఖ్యంగా బీపీటీ, ఆర్ఎన్ఆర్,

మిగతా 2లో

## 11ఏళ్ల పాలనలో జవాబుదారీతనం లేదు

**'ప్రస్తుతాన్ని వదిలేసి... 2047 గురించి కలలు కంటోన్న మోది**

**ప్రచారం తప్ప...ఆచరణలో లేదు**

**మోది సర్కార్‌పై మండిపడ్డ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధి**



2

## మరోసారి రావాలి

**ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావును 8 గంటల పాటు విచారించిన సిట్**

**జూన్ 11న మరోసారి విచారణకు రావాలని పిలుపు**



2

## హార్టికల్చరల్ వర్సిటీ రూ.100కోట్లు ఇవ్వండి

**ఆయిల్ పామ్ సుంకం తగ్గింపు సరికాదు**

**కొబ్బరి బోర్డు ప్రాంతీయ కార్యాలయం కావాలి**

**కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి**



2

## రాగల 4 రోజులు వర్షాలు

**40-50 కి.మి వేగంతో ఈదురు గాలులు వచే అవకాశం**

**నాలుగో రోజు వర్ష ప్రభావం ఎక్కువ**

**వాతావరణ కేంద్రం వెల్లడి**



2

## 'మహాలక్ష్మి'తో ఆర్టీసీకి లాభాలు

**ప్రజాప్రభుత్వంలో ఆర్టీసీలో సమూల మార్పులు**

**అనేక సంస్కరణలతో ముందుకు**

**45 ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించడం చాలా సంతోషం**

**మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్ గౌడ్**

మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్‌టిసి లాభాల బాటలో నడుస్తోందని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బస్ డిపోలో సోమవారం ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు మాట్లాడారు

2



# ఆశలు నిరాశ

**ఆ ముగ్గురికే మంత్రి పదువులు ఆశావహులకు మిగిలిన రిక్తహస్తాలు**

**సిఫారసులను లెక్కచేయని అధిష్టానం అధిష్టానం డిసైడ్ చేసిన వారికే అమాత్య స్థానాలు**



హైదరాబాద్, జూన్ 9, సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి దక్కలేదు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అమాత్య స్థానం లభించలేదు. రాములమ్మకు మంత్రదండం సాధ్యం కాలేదు. మొత్తంగా అధిష్టానం ఎవరినైతే ఫిక్స్ చేసిందో వారికి మాత్రమే పదవులు వచ్చాయి. పదవుల మీద ఆశలు పెట్టుకున్న వారికి రిక్త హస్తాలే మిగిలాయి.కాంగ్రెస్ పార్టీలో సిఫారసు రాజకీయాలకు కొదవ ఉండదు. గ్రూపు రాజకీయాలకు అడ్డు ఉండదు. అలాంటి చోట కేబినెట్ విస్తరణలో ఆశావాహులకు కాకుండా పైరవీకారులకు పదవులు లభిస్తాయని అంచనా ఉన్నది. మీడియాకు కొన్ని పేర్లు లీక్ చేసినప్పటికీ.. వారికి పదవులు లభిస్తాయనే స్పష్టత లేదు.. వాస్తవానికి కేబినెట్ విస్తరణ జరుగుతుందని ఎప్పటి నుంచో ప్రచారం మొదలైంది. దీనిపై అనేక సందర్భాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హస్తినకు వెళ్లి వచ్చారు. పార్టీ పెద్దలను కలిశారు. కొన్నిసార్లు ఆయన ఒక్కరు మాత్రమే వెళ్లారు. ఇక అనేక సందర్భాలలో భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, మహేష్ కుమార్ గౌడ్ వంటి వారు వెళ్లారు. ఇలా అనేక సందర్భాల్లో ముఖ్యమంత్రి హస్తిన వెళ్లిన

మిగతా 2లో

## ముగిసిన హరీశ్ రావు విచారణ



**మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజల నిర్మాణంపై ప్రశ్నలు**

**45 నిమిషాలు కొనసాగిన విచారణ**

**ప్రాజెక్టు రీడిజైనింగ్ కారణాలను వివరించిన హరీశ్ రావు**

**విచారణ అనంతరం కేసీఆర్‌ను కలిసిన మాజీ మంత్రి**

హైదరాబాద్ జూన్ 9, పోలీస్ నజర్ మహారాష్ట్ర, సీడబ్ల్యూసీ అభ్యంతరాల వల్లే కాళేశ్వరం ప్రాజెక్టుల నిర్మాణం రీడిజైనింగ్ చేసినట్లు మాజీ మంత్రి హరీశ్ రావు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు తెలిపారు. సోమవారం ఉదయం కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై న్యాయ విచారణ నిర్వహిస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్? రావు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లో ఈ విచారణ జరిగింది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం ఈ విచారణ కమిషన్‌ను నియమించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాలు, బడ్జెట్ నిధులపై కమిషన్ మాజీ మంత్రిని ప్రశ్నించింది. ప్రాజెక్టు రీడిజైనింగ్ కారణాలను హరీశ్ రావు వివరించారు. మహారాష్ట్ర, సీడబ్ల్యూసీ అభ్యంతరాల వల్లే రీడిజైనింగ్ చేసినట్లు ఆయన కమిషన్?కు తెలిపారు. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేశారని, వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని కమిషన్‌కు చెప్పారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజినీర్లు చెప్పారని అన్నారు. అన్ని ఆనకట్టల నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం ఉందని తెలిపారు. 'అన్నారం, సుందిళ్ల

మిగతా 2లో

## ఉగ్రవాదాన్ని ఆపే వరకు చర్చలు ఉండవ్

ఢిల్లీ: సింధూ జలాల ఒప్పందం నిలిపివేత కారణంగా నీటి కటకట ఏర్పడుతుండటంతో పాకిస్థాన్ కాళ్ల బేరానికి వస్తోంది. ఖరీఫ్ సీజన్‌లో నీటి కష్టాలు తీవ్రమయ్యే అవకాశం ఉండటం వల్ల సింధూ జలాలపై నిర్ణయాన్ని పునః సమీక్షించుకోవాలని మరోసారి భారత్‌ను కోరింది. పాక్ అభ్యర్థనను భారత్ తోసిపుచ్చింది. ఉగ్రవాదం సమస్య పరిష్కారం అయ్యే వరకూ సింధూ జలాల ఒప్పందంపై నిలిపివేత కొనసాగుతుందని, పాక్‌తో చర్చలు ఉండబోవని స్పష్టం చేసింది. ఇటీవల సింధూ జలాలపై చర్చించాలని భారత్‌కు పాకిస్థాన్ వరుస లేఖలు రాస్తోంది. ఈ క్రమంలోనే పాకిస్థాన్ జల వనరుల కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తాజా భారత్ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలంటూ మరోసారి కోరారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత్ లేవనెత్తిన అభ్యంతరాలపై చర్చించడానికి సిద్ధంగా ఉన్నట్టు భారత జలవనరుల కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీకి రాసిన లేఖలో పదే పదే ప్రస్తావించారని పేర్కొన్నాయి. పాక్ లేఖలకు భారత్ ఎలాంటి అభిప్రాయాన్ని పంపలేదని తెలుస్తోంది. ఉగ్రవాదంపై పాకిస్థాన్ స్పష్టమైన వైఖరి తెలియజేసే వరకూ సింధూ జలాల ఒప్పందంపై నిలిపివేత కొనసాగుతుందని భారత్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఉగ్రవాదం సమస్య పరిష్కారం అయ్యే వరకు సింధూ జలాలపై పాకిస్థాన్‌తో చర్చలు ఉండబోవని తేల్చి చెప్పింది.

## 11ఏళ్ల పాలనలో జవాబుదారీతనం లేదు

మోదీ సర్కార్‌పై మండిపడ్డ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. మోదీ సర్కార్ 11ఏళ్ల పాలనలో ఎటువంటి జవాబుదారీతనం లేదని, ప్రచారం మాత్రమే ఉందని ఆరోపించారు. ప్రస్తుతం గురించి మాట్లాడటం మానేసి, ఇప్పుడు 2047 కలలు కంటోందని ఆరోపించారు. మహారాష్ట్రలోని థాణెలో రద్దీగా ఉన్న లోకల్ రైలు నుంచి జారిపడి నలుగురు మరణించడం, ఆరుగురు గాయపడడంపై రాహుల్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ క్రమంలో కేంద్రం తీరుపై విమర్శనాస్త్రాలు సంధించారు. “మోదీ ప్రభుత్వం 11ఏళ్ల పాలన సంబరాలు జరుపుకుంటుండగా, ముంబయి నుంచి వస్తున్న విషాద వార్త దేశ వాస్తవికత ప్రతిబింబిస్తుంది. రైలు నుండి పడి అనేక మంది మరణించారు. భారతీయ రైల్వేలు కోట్లాది మంది జీవితాలకు వెన్నెముక. కానీ నేడు అభద్రత, రద్దీ, గందరగోళానికి చిహ్నంగా మారింది. మోదీ సర్కార్ 11 ఏళ్ల పాలనలో జవాబుదారీతనం, మార్పు లేదు. ప్రచారం మాత్రమే ఉంది. 2025 గురించి మాట్లాడటం మానేసి, 2047 గురించి మాట్లాడుతోంది. థాణె రైలు ప్రమాద మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలి.” అని రాహుల్ గాంధీ ఎక్స్ పోస్ట్ లో పేర్కొన్నారు.

## అమెరికాలో అమానుషం..

వాషింగ్టన్: భారతీయ విద్యార్థి పట్ల అమెరికాలో అమానుషంగా ప్రవర్తించారు. విమానం దిగిన అతడ్ని ఎయిర్‌పోర్ట్‌లో సెక్యూరిటీ అధికారులు అడ్డుకున్నారు. నేలకేసి నొక్కిపెట్టి హింసించారు. చేతులకు సంకెళ్లు వేసి అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత అమెరికా నుంచి బహిష్కరించారు. సోషల్ మీడియా యూజర్, సామాజిక వ్యవస్థాపకుడు కునాల్ జైన్ ఈ దారుణం గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ‘నిన్న రాత్రి న్యూయార్క్ విమానాశ్రయంలో యువ భారతీయ విద్యార్థి చేతికి సంకెళ్లు వేశారు. ఏడుస్తున్న అతడి పట్ల నేరస్థుడిలా ప్రవర్తించడాన్ని నేను చూశా. తన కలల కోసం అతడు వచ్చాడు. ఎలాంటి హాని కలిగించలేదు. ఒక ఎన్‌ఆర్‌ఐగా నేను నిస్సహాయంగా ఉండిపోయా. హృదయ విదారకంగా భావించా. ఇది ఒక మానవ విషాదం’ అని ఎక్స్‌లో పేర్కొన్నారు. కాగా, ఆ భారతీయ విద్యార్థి హర్యానాలో మాట్లాడినట్లు కునాల్ జైన్ తెలిపారు. వీసా పొంది అమెరికా వచ్చే ఇలాంటి పిల్లలు తాము ఎందుకు వచ్చామో అన్నది ఇమ్మిగ్రేషన్ అధికారులకు వివరించలేక పోతున్నారని అన్నారు. దీంతో వారి పట్ల ఇలా ప్రవర్తించి, సంకెళ్లు వేసి తిరుగు విమానంలో పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ఇలాంటి కేసులు మూడు, నాలుగు జరుగుతున్నాయని ఆరోపించారు. అమెరికాలోని భారత రాయబార కార్యాలయం, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ వీటిపై స్పందించాలని జైన్ కోరారు.

## మరోసారి రావాలి

హైదరాబాద్: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, సుమారు 14 నెలల తర్వాత ఆదివారం అమెరికా నుంచి హైదరాబాద్? చేరుకున్నారు. నేడు ఉదయం ఆయన సిట్ విచారణకు హాజరయ్యారు.ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ ముగిసింది. సిట్ అధికారులు ఆయన్ను సుమారు 8 గంటల పాటు విచారణ చేశారు. డీసీపీ విజయ్, ఏసీపీ వెంకటగిరి ప్రభాకర్ రావుపై ప్రశ్నల వర్షం కురిపించారు. రాధాకిషన్‌రావు, తిరుపతన్న, ప్రణీత్‌రావు, భుజంగరావు ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగా పోలీసులు పలు విధాలుగా ప్రశ్నలు అడిగారు. అలాగే, ఇప్పటివరకు సేకరించిన ఆధారాలను ప్రభాకర్ రావు ముందు ఉంచి ప్రశ్నించినట్లు తెలుస్తోంది. నేటి విచారణ ముగియగా జూన్ 11న మరోసారి విచారణకు రావాలని పోలీసులు ప్రభాకర్ రావుకు తెలిపారు.ఫోన్‌ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రభాకర్ రావు ఏ1గా ఉన్నారు. ప్రభాకర్‌రావు నుంచి కీలక సమాచారం రాబట్టడమే లక్ష్యంగా సిట్ అధికారులు ఆయన్ను ప్రశ్నించారు. ఈ కేసులో ఇప్పటికే రాధాకిషన్‌రావు, ప్రణీత్‌రావు, భుజంగరావు, తిరుపతన్నను సిట్ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రభాకర్‌రావును ప్రశ్నించినట్లు తెలుస్తోంది.

## బియ్యానికి తెలంగాణ బ్రాండ్

జై శ్రీరాం వంటి అధిక డిమాండ్ ఉన్న సన్నబియ్యం రకాలను మిల్లింగ్ చేసి విక్రయించాలని డిసైడ్ అయ్యారు. ప్రస్తుతం ఈ రకం బియ్యాన్ని పౌరసరఫరాల సంస్థ ప్రత్యేకంగా నిల్వ చేసింది.వానాకాలం, యాసంగి సీజన్లలో తెలంగాణలోని కొనుగోలు కేంద్రాలకు భారీ మొత్తంలో సన్నధాన్యం చేరింది. యాసంగి పంటతో పోలిస్తే వానాకాలం పంటలో నూకలు తక్కువగా వస్తాయి. దీంతో బియ్యం నాణ్యత మెరుగ్గా ఉంటుంది. ఈ కారణంగానే వానాకాలం వడ్లతో వచ్చిన బియ్యాన్నే ‘తెలంగాణ బ్రాండ్’ పేరుతో విక్రయించనున్నట్లు పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలిపారు. ఇది రైతులకు మంచి మద్దతు ధర లభించడానికి, అధిక దిగుబడికి ప్రోత్సాహం అందిస్తుందని అధికారులు భావిస్తున్నారు.తెలంగాణ బ్రాండ్ బియ్యాన్ని కేవలం సూపర్‌మార్కెట్లు, కిరాణా దుకాణాల్లో మాత్రమే కాకుండా.. రాష్ట్రంలోని రేషన్ షాపుల్లోనూ విక్రయించనున్నారు. ప్రస్తుతం ఆహార భద్రత కార్డు (తెల్లకార్డు) ఉన్నవారికి ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నారు. దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్నవారికి త్వరలో కార్డులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ ఏపీఎల్ కార్డుదారులు తమకు అవసరమైన ‘తెలంగాణ బ్రాండ్’ బియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా మార్కెట్ ధరతో పోలిస్తే కాస్త తక్కువకే కొనుగోలు చేసేందుకు వీలు కల్పించనున్నారు. ఇది పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని అందుబాటు ధరలో పొందడానికి సహాయపడుతుందని అధికారులు భావిస్తున్నారు.’తెలంగాణ బ్రాండ్’ పేరుతో విక్రయించే బియ్యానికి ధర ఎంత నిర్ణయించాలన్న విషయంపై అధికారులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న వివిధ సన్నబియ్యం ధరలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. భారత ఆహార సంస్థ (ఈఅఎ)కి ధాన్యాన్ని విక్రయిస్తే డబ్బులు రావడానికి కనీసం ఆరు నెలల నుంచి ఏడాది వరకు సమయం పడుతుంది. కానీ తెలంగాణ బ్రాండ్‌తో బియ్యాన్ని నేరుగా విక్రయించడం ద్వారా త్వరగా ఆదాయం పొందవచ్చని ఉన్నతాధికారులు అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా ఇతర రాష్ట్రాల్లోనూ ఈ బియ్యాన్ని విక్రయించేందుకు పౌరసరఫరాల శాఖ విస్తృత ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. ఇది తెలంగాణ బ్రాండ్‌కు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంతో పాటు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా బలం చేకూరుస్తుందని అధికారులు భావిస్తున్నారు.

## ఆశలు నిరాశ

తర్వాత చివరికి.. మంత్రివర్గం విస్తరణ పై ఒక క్లారిటీ వచ్చిందిశ్రీహరి ముదిరాజ్, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కు మంత్రి పదవులు లభించాయి. బిసి, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన నాయకులకు మంత్రి పదవులు ఇవ్వాలని అధిష్టానం పట్టుదలతో ఉండడంతో.. సిఫారసులకు లెక్కలేకుండా పోయింది. వాస్తవానికి మంత్రివర్గ విస్తరణలో సుదర్శన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, విజయశాంతికి అవకాశం లభిస్తుందని ప్రచారం జరిగింది. ఎందుకంటే సుదర్శన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా ఉన్నారు. రాజగోపాల్ రెడ్డికి కే సి వేణుగోపాల్ రెడ్డి నుంచి అండదండలు ఉన్నాయి. విజయశాంతికి ఏసిసి అధ్యక్షుడి ఆశీర్వాదాలు ఉన్నాయి. ఇన్ని ఉన్నప్పటికీ కూడా ఈ ముగ్గురికి పదవులు రాకపోవడం విశేషం. వీరు ముగ్గురు కూడా మంత్రి పదవులపై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. వీరు మాత్రమే కాదు అద్దంకి దయాకర్ కూడా మంత్రి అవతారని ప్రచారం జరిగింది. అద్దంకి దయాకర్ అనుచరులు సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం కూడా చేశారు. కాని చివరికి అధిష్టానం తాము అనుకున్న వారికి మాత్రమే పదవులు ఇచ్చింది. అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో స్థానిక నాయకత్వం.. ఆ ముగ్గురికి మాత్రమే మంత్రి పదవులు ఇచ్చినట్టు పేర్కొంది. ఇక డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ కు డిప్యూటీ స్పీకర్ పదవి రావడం విశేషం. ఆయన తొలిసారిగా డోర్నకల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ముఖ్యమంత్రి దగ్గర పరపతి ఎక్కువ ఉండడంతో.. చివరికి ఉపసభాపతి పోస్టును సాధించారు. తాజాగా ప్రకటించిన మంత్రి వర్గంలో కరీంనగర్ జిల్లా చెందిన ఒక నాయకుడికి పదవి లభించింది. మొత్తంగా ఉమ్మడి కరీంనగర్ నుంచి ముగ్గురు నాయకులకు మంత్రి పదవులు లభించడం విశేషం. ఇక ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బట్టి విక్రమార్క మంత్రులుగా కొనసాగుతున్నారు.. ఇప్పుడు ఈ జాబితాలోకి కరీంనగర్ జిల్లా నాయకులు కూడా చేరిపోయారు. కరీంనగర్ జిల్లా నుంచి శ్రీధర్ బాబు, ప్రభాకర్ తో పాటు లక్ష్మణ్ కు కూడా మంత్రి పదవులు లభించడంతో.. ఖమ్మం తోపాటు కరీంనగర్ కూడా ముగ్గురు మంత్రులతో కొనసాగుతోంది.

## రాగల 4 రోజులు వర్షాలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో రాబోవు నాలుగు రోజులు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ద్రోణుల కారణంగా వాతావరణం మేఘావృతమై ఉందని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు. ద్రోణుల ప్రభావంతో నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉదయానికి తెలంగాణ మీదుగా ద్రోణి ఏర్పడటం వల్ల మేఘావృతం ఈ మబ్బులతో కూడిన వాతావరణం ఉందన్నారు. అయితే ద్రోణులు ప్రస్తుతం అంత బలంగా లేనందువల్ల భారీ వర్షాలు పడే అవకాశం లేదని శ్రీనివాస్ రావు వివరించారు. ఈ రోజు నుంచి నాలుగో రోజున కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలకు హెచ్చరికలు జారీ చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్, నిజామాబాద్‌తో పాటు వికారాబాద్, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో వర్షం కురిసినా కురవకపోయినా 40-50 కిలోమీటర్లు వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించారు. ద్రోణులు తెలంగాణకు దగ్గరగా ఉండటం వల్ల తేమ గాలులను ఆకర్షించి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. జూన్ మాసంలో వర్షపాతం సాధారణం కంటే ఎక్కువగా ఉంటుందని దీర్ఘకాలిక అంచనాలలో తెలిసిందని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్ రావు అన్నారు.

## ముగిసిన హరీశ్ రావు విచారణ

బ్యారేజీల స్థలం మార్పు ఇంజినీర్ల సూచన మేరకే జరిగింది. ప్రాజెక్టుల స్థలాల మార్పు గతంలోనూ కొన్ని ప్రాజెక్టుల విషయంలో జరిగింది. ప్రాజెక్టుకు రుణసేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేశాం.’ అని కమిషన్‌కు హరీశ్ రావు వివరించారు.కాళేశ్వరం నిర్మాణ సమయంలో నీటి పారుదలశాఖ మంత్రిగా హరీశ్‌రావు ఉన్నారు. ఈక్రమంలో ప్రాజెక్టు విధాన, ఆర్థికపరమైన అంశాలపై ఆయన్ను కమిషన్ ప్రశ్నిస్తోంది. గత ప్రభుత్వంలో కీలకమైన కేసీఆర్, హరీశ్‌రావు విచారణకు హాజరు కావాలని కమిషన్ ఇటీవల నోటీసులు జారీ చేసింది. తాజాగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను విచారించింది. ఎల్లుండి మాజీ సీఎం కేసీఆర్ కమిషన్ ముందు హాజరు కావాల్సి ఉంది.“తమ్మడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారు అన్నదానిపై చాలాసేపు విచారించారని తెలిపారు. దానికి నేను సవివరంగా సమాధానం ఇచ్చాను. అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు అందుకు తగిన ఆధారాలు కమిషన్‌కు ఇచ్చాను. కేబినెట్ అనుమతితో నిర్మాణాలు చేపట్టామని వివరంగా చెప్పామన్నారు.. అన్నారం, సుందిళ్ల నిర్మాణాల అడిగితే సవివరంగా సమాధానం ఇచ్చానని .హరీశ్ రావుతెలిపారు.

## మహాలక్ష్మి’తో ఆర్‌టిసికి లాభాలు

సూర్యాపేట: మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్‌టిసి లాభాల బాటలో నడుస్తోందని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బస్ డిపోలో సోమవారం ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. కాలుష్యం నుండి పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని వాతావరణాన్ని కాపాడుకుంటూ ఆర్‌టిసి సంస్థ ముందుకు వెళ్తోందని అన్నారు. పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ మంత్రి అయినప్పటి నుండి ఆర్‌టిసిలో సమూల మార్పులు తెచ్చి అనేక సంస్కరణలతో ముందుకు వెళ్లడం శుభ పరిణామమని అన్నారు. గతంలో సామాన్యుడి అవసరాలు తీర్చేందుకు ఆర్‌టిసి సంస్థ ఎంతగానో కృషి చేసింది కానీ లాభాలు లేకుండా ఎప్పుడూ నష్టాల బాటలో కొనసాగిందని, కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఆర్‌టిసిని కాపాడుకునేందుకు, ఆర్థికంగా నిలబెట్టేదుకు తగిన చర్యలతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు.పాత బస్సులు, డీజిల్ బస్సులను పక్కన పెట్టి ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా వాతావరణాన్ని కాపాడుకుంటూ ప్రజలకు సేవ చేసేందుకు సూర్యాపేట డిపోకు 79 ఎలక్ట్రిక్ బస్సులు మంజూరయ్యాయని, సోమవారం 45 ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. చుట్టూ సూర్యాపేట.. నడుమ నల్లగొండ అంటూ తెలంగాణ సాయుధ పోరాటం గుర్తు చేసుకుంటూ ప్రజా ప్రభుత్వంలో మారుతున్న కాలానికి అనుగుణంగా, కార్మికుల సంక్షేమం కోరుకుంటూ నేడు సూర్యాపేట డిపోనుండి హైదరాబాద్, నల్లగొండ, ఖమ్మం, వరంగల్, కోదాడ లాంటి ప్రాంతాలకి వాతావరణాన్ని కాపాడుకుంటూ 79 బస్సులు మంజూరు చేశామని తెలిపారు.గత పదేళ్లలో ఒక్క నూతన బస్సు గానీ, కొత్త ఉద్యోగం గానీ ఇవ్వకుండా ఆర్‌టిసిని నష్టాల ఊబిలో కూరుకొనిపోయేలా చేశారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వేలాది కొత్త బస్సులు, ఉద్యోగాలు నియమించామని అన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్‌పి నరసింహ, ఎంఎల్‌ఎలు పద్మావతి రెడ్డి, మందుల సామేలు, ఎంఎల్‌సి శంకర్ నాయక్, పర్యాటక సంస్థ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొప్పుల వేణారెడ్డి, వైస్ ఛైర్మన్ శ్రీనివాస్, జేబీఎం సంస్థ ప్రతినిధి ప్రభాకర్, ఆర్‌టిసి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హార్టికల్చరల్ వర్సిటీ రూ.100కోట్లు ఇవ్వండి

హైదరాబాద్: రాష్ట్రంలో కొబ్బరి అభివృద్ధి బోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని భద్రాద్రి ఏర్పాటు చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర సహాయమంత్రి భగీరథ్ చౌదరిలు రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా మంత్రి తుమ్మల వారిని కలుసుకుని ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనకు తెలంగాణ ప్రభుత్వం తరపున తాము విజ్ఞప్తి చేసే ఐదు అంశాలు అత్యంత కీలకమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. ‘రైతు సంక్షేమానికి మద్దతు ఇవ్వడం, వ్యవసాయ రంగం అభివృద్ధికి కేంద్ర సహకారం తప్పనిసరి‘ అని ఆయన కేంద్ర మంత్రిని కోరారు.తెలంగాణలో ప్రస్తుతం 3,300 ఎకరాల మేరకు కొబ్బరి సాగు జరుగుతుందని, అందులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,757 ఎకరాలు, ఖమ్మం జిల్లాలో 696 ఎకరాలు కలిపి సుమారు 75 శాతం కొబ్బరి సాగును చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలోని మిగతా జిల్లాలలో కూడా కొబ్బరిసాగును విస్తరించేందుకు విరివిగాఅవకాశాలు ఉన్నాయని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ కేంద్రంగా కొబ్బరిబోర్డు కార్యాలయం ఉండేదని, రాష్ట్ర విభజనలో అది విజయవాడకు తరలిపోయిందని వివరించారు. ప్రస్తుతం రాష్ట్ర కొబ్బరి రైతులు (%జశీఎశీఅట్ దీశ్మీతీఎ తీవస్త్రఱశీఖశ్రీ శీటటఱఎవ%) సకాలంలో సేవలు అందుకోలేక పడుతున్న ఇబ్బందులను కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ కొబ్బరి రైతుల సంక్షేమం దృష్ట్యా ఆశ్వారావుపేట లేదా దమ్మపేటలో పూర్తిస్థాయిలో కొబ్బరి అభివృద్ధి బోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మల కోరారు.ఆయిల్ పామ్ దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం పునఃసమీక్షించాలి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రులను కోరారు. ఆయిల్ పామ్ విత్తనాల సరఫరాదారుల ఎంప్యానెల్‌మెంట్ కోసం కేంద్రం తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. ఆయిల్ పామ్ సాగు కోసం కేంద్రం చేపట్టిన ‘నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ - ఆయిల్ పామ్‘ కింద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 1.25 లక్షల హెక్టార్లకు లక్ష్యంగా పెట్టుకొని, ఇప్పటివరకు 75వేల హెక్టార్లలో సాగు చేపట్టి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని మంత్రి వివరించారు. దేశీయంగా సరిపడా విత్తనాలు అందుబాటులో లేనందున, ఆయిల్ పామ్ కంపెనీలు విదేశాలనుంచి విత్తనాలను దిగుమతి చేసుకుంటున్నాయన్నారు.

# బడిబాట డప్పుల దండోర

మనప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 09 జూన్ :ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట డప్పుల దండోరా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కందికట్కూర్ ఎస్సీ కాలనీ నందు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం లో భాగంగా పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచేందుకు కాలనీ వీధుల్లో వినూత్న ప్రయత్నం గా బడిబాట డప్పుల దండోర నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లంతకుంట మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో అమ్మ ఆదర్శ



పాఠశాల చైర్మన్ నిర్మల, మాజీ సర్పంచ్ ముత్యం అమర్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అనువోజు రాజు, అంగన్వాడి టీచర్ లక్ష్మి, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బిగుల్ల విజయ్, న్యాత తిరుపతి న్యాత అశోక్, స్వామి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఎం.పి డాక్టర్ ఆత్మహత్య

మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట జూన్ 09: అప్పుల బాధ భరించలేక ఆర్ఎంపి వైద్యుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని మాసాయిపేట్ మండల్ పోతనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది, గ్రామానికి చెందిన బర్రె మహేష్ (30) గత కొంతకాలం నుండి తూప్రాన్ మండల్ మల్కాపూర్ గ్రామంలో ఆర్ఎంపీ డాక్టర్ గా పనిచేస్తున్నాడు , కొంతకాలం నుండి తెలిసిన వారి నుండి, చుట్టాలు,స్నేహితుల, దగ్గర సుమారు 13, లక్షల మేరకు తప్పు చేశాడు, అప్పు తీర్చలేక, వేరే మార్గం లేక తన వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు త్రాగాడు, ఇది గమనించిన కుటుంబ సభ్యులు మెరిగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా రాత్రి మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు, విషయం తెలుసుకున్న చేగుంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు



# వివేక్ కు మంత్రి పదవి పట్ల హర్షం

మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్, జూన్ 10 :మాల సామాజిక వర్గానికి కేబినెట్లో సముచిత స్థానం హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు దగ్గుపాటి బాబురావులి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర మంత్రిగా గడ్డం వివేక్ కు క్యాబినెట్లో స్థానం కల్పించడం పట్ల హుజూర్ నగర్ నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షుడు దగ్గుపాటి బాబురావు హర్షం వ్యక్తం చేశారు సోమవారం హుజూర్ నగర్ పట్టణంలో మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం వివేక్ కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా దగ్గుపాటి బాబురావులిమాట్లాడుతూ మాల సామాజిక వర్గానికి క్యాబినెట్లో చోటు దక్కడం శుభ పరిణామం అన్నారు గడ్డం వివేక్ కు మంత్రి పదవి రావడానికి సహకరించిన కాంగ్రెస్



పార్టీకి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి మరియు తోటి మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గడ్డం వివేక్ రాష్ట్ర మంత్రిగా ఆ పదవికే వన్నె తెచ్చేలా సమర్థవంతంగా నిర్వహించి, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడాలని ఆకాంక్షించారు ఈ లికార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు పోతుల జ్ఞానయ్య, రాష్ట్ర కార్యదర్శిలు ఇట్టి మల్ల బెంజిమెన్,ఇట్టి మల్ల శ్రీనివాస్, జిల్లా కో కన్వీనర్ గొట్టుముక్కల రాములు,రాష్ట్ర మహిళ కార్యదర్శి సప్పిడి సావిత్రి,జిల్లా నాయకులు కో ల్లపూడి దయాకర్, దాసరి పున్నయ్య, మండల అధ్యక్షుడు కమల రాజా,మాజీ కౌన్సిలర్ కంకణాల పుల్లయ్య,కోల్లపూడి కళ్యాణ్,పాశం నరసింహారావు, కోల్లపూడి ప్రవీణ్, కోల్లపూడి కమలాకర్,దగ్గుపాటి పెంటయ్య,రంజిత్ దశరథ్ పాల్గొన్నారు

# చెరువుపల్లి గ్రామంలో

మనప్రజాప్రతినిధి//మాడుగులపల్లి, జూన్ 10:నల్గొండ జిల్లా మాడుగుల పల్లి మండలం చెరువుపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నూతనంగా ఏర్పడిన భూభారత చట్టంలో భాగంగా ఈరోజు గ్రామంలో రెవెన్యూ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కత్తుల సైదులు ఆర్ ఐ రేణుక ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భూభారత్ చట్టంలో పట్టా మరియు ఈనామ్ మరియు బంజారా భూములకు హక్కులు కల్పిస్తామని తాసిల్దార్ పేర్కొన్నారు గ్రామంలో మొత్తం 60 అప్లికేషన్లు వచ్చినాయి ఇందులో భూమి మీద ఉండి పట్టా తక్కువ ఉన్న అప్లికేషన్లు ఒకరికి బదులు ఒకరు పట్టాలు ఉన్నవి కబ్జాల పట్టాదారు పాస్ బుక్ మరొకరికి ఉన్నవి ఈ



కార్యక్రమంలో ప్రజా ప్రతినిధి నల్గొండ జిల్లా ఇన్చార్జి పాల్వాయి సాగర్ తాజా మాజీ సర్పంచ్ బుర్రరాజు సైదమ్మ సైదులు యాదవ్ నాయకులు మల్లారెడ్డి తీగల సైదులు పంచాయతీ కార్యదర్శి సతీష్ రెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది

# ఆర్థిక సాయం

మనప్రజాప్రతినిది//చేగుంట జూన్ 09:.చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల మరణించిన ముప్పిడి మంగవ్వ కుటుంబానికి దశ దిన కర్మకు 50 కిలోల బియ్యం అందజేసిన చేగుంట మండల కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో దొర గొల్ల పోచయ్య, మరిపల్లి గణేష్, సాకలి కుమార్, నీల యాదయ్య, ముప్పిడి మల్లయ్య, ఎర్రగుళ్ల వెంకన్న, ముప్పిడి రాజు, పిడి కనకరాజు, ముప్పిడి కిష్టయ్య, ముప్పిడి కర్ణాకర్, ముప్పిడి నరసయ్య, ముప్పిడి శేఖర్, స్వామి, తదితరులు పాల్గొన్నారు



# మా రైతు గోస ఏ అధికారికి పట్టదా

మనప్రజాప్రతినిధి//మెదక్ టేక్మాల్ జూన్ 09: మా రైతు గోస ఏ అధికారికి ఎవరికి చెప్పాలో అర్థం కావడంలేదు అధికారులు పట్టించుకోవడం లేదని మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామానికి చెందిన పట్లోళ్ల గోపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు సంబంధించిన భూమి, సర్వే నంబర్ 451లో ఐదుగుంట లు సర్వేనెంబర్ 345 లో రెండు ఎకరాల 25 గుంటలు సర్వేనెంబర్ 390లో, రెండు ఎకరాల రెండు గుంటలు సర్వేనెంబర్ 392లో ఎకరా 32 గుంటలు సర్వే నెంబర్ 300 45 లో 10 గుంటలు సర్వేనెంబర్ 445లో మూడు గుంటలు సర్వేనెంబర్ 456 లో ఒక ఎకరా సర్వేనెంబర్ 391లో 9 గుంటలు సర్వేనెంబర్ 323 లో 30 గుంటలు సర్వేనెంబర్ 322 లో 4 గుంటలు సర్వేనెంబర్ 09 లో 15



గుంటలు సర్వేనెంబర్ 2 99లో మూడు గుంటలు సర్వేనెంబర్ 199 లో 11 గుంటలు గల భూమిని అసైన్లు పెట్టడంతో, ఈ భూమిలో పండిన పంటను అమ్ముకోవడానికి, వీలు లేకుండా పోయింది. పండించిన పంట వ్యవసాయ శాఖ అధికారుల దగ్గరకు వెళ్లి నమోదు చేసుకోవాల్సిందిగా కోరితే, ఈ నెంబర్లు అన్ని అసైన్ లో ఉన్న భూమి కాబట్టి మేము నమోదు చేసుకోము అని చెప్పారు. రైతు పట్లోళ్ల గోపాల్ రెడ్డి అన్నారు. వానాకాలం సీజన్లో పత్తి 100 కింటలు అవితే అమ్మ లేని దుస్థితిలో ఉంటే వేరే వారి పేర్ల మీద పత్తి అమ్ముతే డబ్బులు చేతికి ఇంకా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సర్వే నంబర్లలో నాకే కాకుండా చాలామంది రైతులు ఉన్నారన్నారు. వారందరి పరిస్థితి ఈ విధంగానే ఉందని రైతు వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

# ప్రభుత్వాసుపత్రిలో అగ్నిప్రమాదం






మనప్రజాప్రతినిధి//చేగుంట టౌన్ జూన్ 9 : ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరగడంతో దయాగ్నొస్టిక్ ల్యాబొరేటరీలోని ఫర్నీచర్, కంప్యూటర్ లు దగ్ధమైన సంఘటన మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని తెలంగాణ దయాగ్నొస్టిక్స్ డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ సెంటర్,(ఐపిహెచ్ఎల్) శనివారం రాత్రి ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ సంభవించింది. దీంతో భవనంలోని పై కప్పు ఫాల్ సీలింగ్,కు మంటలు చెలరేగి పైన ఉన్న థర్మకోల్ కాలిపోయి కిందపడింది.షార్ట్ సర్క్యూట్ కారణంగా టేబుల్ వద్ద ఉన్న కుర్చీ, ప్రింటర్, మౌస్, కీబోర్డ్, జీపీఎస్, సీపీయూ, మానిటర్ , బార్ కోడ్ స్కానర్స్, కాలి బూడిదయ్యాయి.ఈ ఘటనలో హబ్ లోని అన్ని రూములకు నల్లటి పొగ చేరింది. మిషన్లు, శాంపిల్స్ ఉన్న చోట నల్లటి పొగ, చిత్తు కాగితాలతో చిందరవందరగా మారింది.సోమవారం ల్యాబ్ కు వెళ్ళిన ఆయాలు, సిబ్బంది అక్కడి పరిస్థితిని చూసి కంగు తిన్నారు.ఈ విషయాన్ని స్థానిక సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లారు. ఆస్పత్రి సిబ్బంది షార్ట్ సర్క్యూట్ జరిగిన ప్రాంతాన్ని శుభ్రం చేసే పనిలోని నిమగ్నమయ్యారు. నిన్న ఆదివారం కావడంతో నైట్ డ్యూటీ చేసే టెక్నీషియన్ రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

# పట్టపగలు దొంగతనం

మనప్రజాప్రతినిది// చేగుంట జూన్ 09: మండల కేంద్రమైన చేగుంట లోని సీఎంఆర్ కాలనీలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది, హమాలీ కాలనీలో చందాయిపేట్ గ్రామానికి చెందిన చిట్ట బోయిన ఆంజనేయులు, తన ఇంటికి తాళం వేసి ప్రైవేట్ కంపెనీలో డ్యూటీకి వెళ్లారు, తదుపరి సాయంత్రం 6 గంటలకు డ్యూటీ నుండి ఇంటిలోకి వచ్చి చూడగా, ఇంటి తాళం పగలగొట్టబడిఉంది, దొంగలు ఇంట్లో ఉన్న బీరువా ద్వస్వం చేసి, బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు, వెండి ఆభరణాలు, కొంత నగదు, ఎత్తుకెళ్లారు. మరియు పక్కనే ఉన్న జర్నలిస్ట్ కాలనీలోని ప్రముఖ జర్నలిస్టు ఇళ్లలో సైతం తాళాలు పగలగొట్టి దొంగతనం చేశారు, మన తెలంగాణ



రిపోర్టర్ అయిత రఘురాములు ఇంటిలో తాళం పగలగొట్టి అందులో ఉన్న బట్టలు, చెప్పులు, బూట్లు తో పాటు, నల్లాకు చెందిన పలు వస్తువులను ఎత్తుకెళ్లారు, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ కాశ బోయిన సుధాకర్ ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న నగదును, బట్టలను, ఇతర వస్తువులను ఎత్తుకెళ్లారు, వరుసగా ఇండ్లలో దొంగతనాలు జరగడంతో అ కాలనీ వాసులు భయపడుతున్నారు, ఈ మేరకు చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసి, క్లూస్ టీంను రప్పించి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న ఆటోడ్రైవర్

మనప్రజాప్రతినిధి//సంగారెడ్డి జూన్ 09: మిస్సయిన బ్యాగును అందజేసిన పోలీసులు వివరాలలోని వెళ్లితే.. సంఘగోని శ్రీనివాస్ గౌడ్ తండ్రి సత్యగౌడ్, నివాసం కల్హేర్ గ్రామం, మండలం. శుభకార్యానికై సంగారెడ్డి మల్కాపూర్ చౌరస్తాలో నివాసం ఉంటున్న బంధువుల ఇంటికి వచ్చి తిరిగి కుటుంబ సభ్యులతో కలిసి కల్హేర్ వెళ్ళుటకు గాను ఈ రోజు తేది: 09.06.2025 నాడు ఉదయం అందాజ 8:00 గంటల సమయంలో మల్కాపూర్ చౌరస్తాలో ఆటో ఎక్కి సంగారెడ్డి కొత్తబస్ స్టాండ్ కు వచ్చి, బంగారు ఆభరణాలు, నగదు కలిగిన బ్యాగ్ ను ఆటో లో మరిచి వెళ్లిపోగా, కొంత సమయం తరువాత అదిగమనించిన ఆటో డ్రైవర్ షైక్ ఖదీర్ అట్టి బ్యాగ్ ను సంగారెడ్డి టౌన్ పోలీసు



**-ఆటో లో మరిచిపోయిన 12.5 తులాల బంగారం, నగదు తిరిగి ప్రయాణికునికి అందజేత..**
**-ఆటోడ్రైవర్ షైక్ ఖదీర్ ను అభినందించి, రివార్డ్ అందజేసిన. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

స్టేషన్ లో పోలీసులకు అందజేశాడు. తమ బ్యాగ్ మిస్ అయిందని గుర్తించిన సంఘగోని శ్రీనివాస్ గౌడ్ నేరుగా పోలీసు స్టేషన్ కు రాగా.., మిస్ అయిందనుకున్న బ్యాగ్ ను చూసి సంతోషించారు. ఆటో డ్రైవర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రయాణికులు మరిచిపోయిన పోగొట్టుకున్న తమ విలువైన బంగారం, నగదు కలిగిన బ్యాగ్ ను తిరిగి ప్రయాణికులకు అందించడంలో ఆటో డ్రైవర్ షైక్ ఖదీర్ తండ్రి లతీఫ్, వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం నాలసాబ్ గడ్డ, సంగారెడ్డి టౌన్. మానవత్వాన్ని చాటుకున్నాడాని. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఆటో డ్రైవర్ షైక్ ఖదీర్ ను అభినందించి, నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్ ప్రయాణిడు సంఘగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# పంటల మార్పిడి పై రైతులకుఅవగాహన

మనప్రజాప్రతినిధి //మెదక్ మనోహరాబాద్, జూన్ 9:పంటల మార్పిడి పై రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. సోమవారం మండలంలోని కాళ్ళకల్ గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారిని స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు శ్రీనివాస్, వినయ్, అధికారులు విజయలక్ష్మి, రఘునాథులు పాల్గొని అవగాహన కల్పించారు. పంటల మార్పిడితోపాటు మొక్కలు నాటడం, యూరియా వాడకం గురించి అవగాహన కల్పించారు.



రైతులు సాగు చేస్తున్న విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు ఏఈఓ సచిన్ తదితరులు పాల్గొన్నారు.ఫోటో: పంటల మార్పిడి పై రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు.

# విజయవంతం ఉచిత కంటి శస్త్రచికిత్స శిబిరం..

మనప్రజాప్రతినిధి//సిద్ధిపేటజిల్లా, జూన్10:ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు స్థానిక 37 వ వార్డులో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు 360 మంది పాల్గొన్నారు దీనిలో 77 మందికి అపరేషన్ అవసరమని వైద్యులు తెలుపగా 34 మందిని వెంటనే ఆపరేషన్ నిమిత్తం హైదరాబాద్ కి పంపించడం జరిగింది ఇట్టి శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రజలందరికీ పొనమల్ల సువర్ణలక్ష్మి - రాములు గారు, పార్టీ నాయకులు మద్దెల నర్సింలు గారు కృతజ్ఞతలు తెలియజేశారు, ఇట్టి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన శంకర కంటి ఇన్స్టిట్యూట్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ సుమారు 40 మంది వైద్య సిబ్బందికి తన స్వంత కర్చుతో భోజనం ఏర్పాటు చేసి తన గొప్ప మనసు చాటుకున్నా




**-37వ వార్డులో ఉచిత వైద్య శిబిరన్నీ నిర్వహించిన శంకర కంటి ఆసుపత్రి గచ్చిబౌలి వైద్యులకు మరియు సిబ్బందికి ధన్యవాదాలు..**
**-పొనమల్ల సువర్ణలక్ష్మి - రాములు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు 37వ వార్డు..**

పొనమల్ల సువర్ణలక్ష్మి - రాములు గారు..37వ వార్డ్ ప్రజల కోసం భవిష్యత్తులో కూడా వారికి ఉపయోగపడే ఇట్లాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేస్తానని కూడా ఆయన తెలిపారు..ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మద్దెల నర్సింలు మరియు 37వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# త్రీటౌన్ సిఐ శివప్రసాద్ ను అభినందించిన ఎస్పీ రోహిత్ రాజ్


మనప్రజాప్రతినిధి//కొత్తగూడెం జిల్లా :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంపోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డును అందుకున్న కొత్తగూడెం త్రీటౌన్ సిఐ శివప్రసాద్ ను జూన్ 2 వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ నందు జరిగిన తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డును అందుకున్న కొత్తగూడెం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ని సోమవారం రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తమ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందుకుగాను ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ఈ అవార్డును



దక్కించుకోవడం జరిగింది.పోలీస్ శాఖలో క్రమశిక్షణ,నిబద్ధతతో పనిచేసే అధికారులు,సిబ్బందికి ఎప్పటికైనా ప్రత్యేక గుర్తింపు,గౌరవం లభిస్తుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ కూడా పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు

మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ :జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో పోచన్న పేట,గోపాల్ నగర్, చిన్న రాంచర్ల, బచ్చన్నపేట, ఆలింపూర్ గ్రామాలలో మరియు జనగామ మండలం గోపరాజు పల్లి , పసరమడ్ల గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లుల లబ్ధిదారుల ముగ్గులు పోసే కార్యక్రమాలకి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్,కొమ్మూరి ప్రతాప్ రెడ్డి విచ్చేసి శంకుస్థాపన చేసి కాంగ్రెస్ పార్టీ గురించి, ప్రజా పాలన లో పేద ప్రజలకు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఉద్దేశించి పలు అంశాలు మాట్లాడి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి గారు ,చేర్యాల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు,జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,వివిధ మండలాల నాయకులు,యూత్ కాంగ్రెస్,నాయకులు ,మహిళా కాంగ్రెస్ నాయకులు లక్ష్మీ, విజయ, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


-పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి

# అర్జీలు వెంటనే పరిష్కరించాలి


-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఖమ్మం ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి అర్జీలను స్వీకరించారు.ఖమ్మం కాల్వ ఒడ్డులోని హిందూ స్మశాన వాటిక నిర్వహణ కమిటీ ఖమ్మం మున్నేరు నదిపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో తమకు చెందిన 14 షాపులను తొలగించారని, వీటి ద్వారా వచ్చే ఆదాయంతో మధ్యాహ్న భోజనం, ఐ బ్యాంక్ వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని, దయచేసి ఇట్టి సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డీవో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన పగడం దేవకర్మ తాము కరోనా సమయం నుంచి స్వీపర్ గా పని చేస్తున్నానని, తనను నేడు విధుల నుంచి తొలగించారని, ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కోణిజర్ల మండలం కంకణాల నవ్య తాను ఎస్సి మాదిగ కులానికి చెందినానని,ఇటీవల 10 వ తరగతి ఉత్తీర్ణత సాధించానని, గురుకుల పాఠశాలలో ఇంటర్ చదివేందుకు ప్రవేశ పరీక్ష లో ఏం గ్రేడ్ వచ్చిందని తనకు హైదరాబాద్ లో సీట్ వచ్చిందని, ఖమ్మం జిల్లాలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారికి రాస్తూ సీటు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.చింతకాని మండలం నరసింహాపురం గ్రామానికి చెందిన ఎల్.సుగుణ తన భర్త ఎల్. ముత్తయ్య 2010 సంలో మరణించారని, గతంలో తమకు ఆపద్బాంధు పథకం మంజూరు అయిందని, దానిని వర్తింప చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డీ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణిలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏఓ అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిటీషన్ కొట్టివేత


-ఎర్రజెండా గెలుపును జీర్ణించుకోలేకనే తప్పుడు పిటిషన్
-సిపిఐ ఎమ్మెల్యేకు నందులాల అగర్వాల్ క్షమాపణ చెప్పాలి
-సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్

మనప్రజాప్రతినిధి//దినపత్రిక, చేర్యాల, జనగామ :సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పై వేసిన ఎన్నికల అనర్హత పిటీషన్ ను హైకోర్టు కొట్టివేతపై సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కొత్తగూడెం గడ్డపై పీడిత ప్రజల పక్షాన కార్మిక కర్షకుల ప్రజా గొంతుకై అసెంబ్లీ లోపల, బయట గర్జించే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజయాన్ని జీర్ణించుకోలేకనే తప్పుడు పద్ధతులో ఎన్నికల అనర్హత పిటీషన్ దాఖలు చేశారన్నారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుపై నందులాల్ అగర్వాల్ వేసిన ఎన్నికల అనర్హత పిటీషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టివేతను హర్షం వ్యక్తం చేశారు. కామ్రేడ్ సాంబశివరావు సిపిఐ జెండా ఎత్తుకొని నిత్యం తాడిత, పీడిత జనాల పక్షాన నిలబడి ఎన్నో నిర్బంధాలను, ఆటుపోట్లు తట్టుకొని నిలబడ్డ ఎర్రటి సూర్యుడు, ఉమ్మడి రాష్ట్రంలో ఎమ్మెల్యేగా బయ్యారం గనుల అవినీతిపై రాజీలేని పోరాటం సాగించిన నిజాయితీ గల గొప్ప కమ్యూనిస్టు నాయకుడని, 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థిగా కొత్తగూడెం నియోజకవర్గం నుండి ఎన్నికల బరిలో నిలబడి ముప్పై వేలకు పైగా భారీ మెజార్టీతో గెలుపొందిన ప్రజల మనిషి ఈ విజయాన్ని చూసి ఓర్వలేక కొత్తగూడెం కు చెందిన నందులాల్ అగర్వాల్ ఎన్నికల అఫిడవిట్ పై వక్ర బుద్ధితో పిటిషన్ దాఖలు చేస్తే ఆపిటేషన్ పై తెలంగాణ హైకోర్టు సుదీర్ఘంగా విచారణ జరిపి సోమవారం ఎలాంటి ఆధారాలు లేవని తేల్చి అనర్హత పిటీషన్ కొట్టివేసిందని అన్నారు. ఈ తీర్పు కమ్యూనిస్టుల నిజాయితీకి, నిబద్ధతకు, విలువలకు నిలువెత్తు నిదర్శనమని అన్నారు. అరచేతిని అడ్డం పెట్టి సూర్యకాంతిని ఆపలేరని ఇలాంటి తీర్పులతో న్యాయ వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతాయని నందులాల్ అగర్వాల్ వెంటనే కూనంనేని సాంబశివరావుకి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# మైనార్టీలను పట్టించుకోని
# కాంగ్రెస్ సర్కార్..


**-మంత్రివర్గంలో మైనార్టీలకు స్థానం కల్పించాలేని రేవంత్ సర్కార్..?**
**-మైనారిటీలకు ఈసారి కూడా మంత్రి వర్గంలో నిరాశే మిగిలింది..?**
**-జిల్లా ముస్లిం మైనారిటీ ప్రొటెక్షన్ రైట్స్ కమిటీ ప్రధాన కార్యదర్శి యంఏ సలీం.**



మనప్రజాప్రతినిధి//జూన్ 09: మెదక్/టేక్మాల్:కాంగ్రెస్ పై గుర్రుగా ఉన్న ముస్లిం సామాజిక వర్గం మైనార్టీల ను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న తెలంగాణ కాంగ్రెస్.తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో ఈసారి కూడా ముస్లిం మైనారిటీ వర్గానికి నిరాశే మిగిలిందని జిల్లా ముస్లిం మైనారిటీ ప్రొటెక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి యంఏ సలీం అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో ఒక్కరికి కూడా చోటు దక్కకపోవడంతో ముస్లిం మైనార్టీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నారని మమ్మల్ని కేవలం ఓటు బ్యాంకు గా మాత్రమే వాడుకుంటున్నారని, సామాజిక సమీకరణాలలో భాగంగా ఏ ఒక్క ముస్లిం మైనార్టీ ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో మంత్రి పదవి ఇవ్వకపోవడంపై జిల్లా ముస్లిం మైనార్టీ ప్రొటెక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి యంఏ సలీ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో బీఆర్ ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో. మైనార్టీలకు అనేక పదవులు సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో మైనారిటీలకు పెద్దపీట వేసిందని మా మైనార్టీ నాయకునికి మొదటి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిని చేసి రెండవ ప్రభుత్వంలో హోంమంత్రిని చేసి మైనార్టీ నాయకులకు ఎమ్మెల్సీ రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ ల పదవులను అదేవిధంగా బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ నాయకత్వం లో రాష్ట్రస్థాయి పదవులను కూడా మైనార్టీ నాయకులకు ఇచ్చిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ముస్లిం మైనార్టీల ఓట్లను ఓట్లను వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీలకు మంత్రివర్గంలో చోటు కల్పించకపోవడం చాలా సిగ్గుచేటు అని ఆయన తెలిపారు.

# ప్రజావాణి కార్యక్రమం

మనప్రజాప్రతినిధి//సూర్యాపేటజిల్లా :సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం పిర్యాదుదారులతో మాట్లాడి పిర్యాదులు పరిశీలించిన ఎస్పీ శ్రీ. కె నరసింహ ఐపిఎస్ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ అన్నారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగాఎస్పీ ఎస్పిమాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ గ ఆదేశించారు.



# మహిళ లోకన్ని అవమనీంచడమే

సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 09:“సాక్షి” టి.వి.డిబెట్లో జర్నలిస్టు కృష్ణంరాజు “అమరావతి” వేశ్యలరాజధాని అని చేసిన వ్యాఖ్యలు యావత్ మహిళాలోకాన్ని అవమానించడమేనని, వీటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు, సత్తుపల్లి మండల టి.డి.పి కమిటి కార్యదర్శి, కంచర్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటి ఉపాదక్షుడు బొంతు శ్రీనివాసరావులు మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. సాక్షి టి.వి ప్రతినిధి కొమ్మినేని శ్రీనివాసరావు సమక్షంలో, జర్నలిస్టు ముసుగులో నున్న కృష్ణంరాజు, ఇంతటి నీచమైన వ్యాఖ్యలు చేస్తుంటే, కొమ్మినేని అభ్యంతరం చెప్పి, వాటిన్ని ఆపాల్సింది పోయి, వెకిలి నవ్వులు, నవ్వడం సభ్యసమాజం చీదరించుకుంటుందన్నారు.. జగన్ పాదయాత్ర పేరుతో మహిళల్ని అక్క షెల్లమ్మలంటూ తలలు నిమురుతూ ఓట్ల డ్రామా రక్తికట్టించి, అధికారంలోకి వచ్చిన అనంతరం, ఎడారి , స్మశాన మంటూ అమరావతి పై విషం, కక్కి నాడని, దీని ఫలితమే జగన్ కు 11 సీట్లని, ఎన్నికలెప్పుడొచ్చినా, ఈసారి జగన్ కు డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయమన్నారు. ఈ అంశంపై “జాతీయ మహిళా కమిషన్” కు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

# లేనోళ్లకే ఇందిరమ్మ ఇండ్లు





మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:ఉన్నోళ్లకు ఇచ్చే ప్రసక్తే లేదు మొదటి విడతలో బహు పేదోళ్లకు ఇచ్చాం మిగిలిన విడతల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇస్తాం ఏదులాపురం మున్సిపాలిటీ పర్యటనలో మంత్రి పొంగులేటిలి ఏదులాపురం మున్సిపాలిటీ: ఇందిరమ్మ ఇండ్లు లేనోళ్లకే ఇస్తామని... ఉన్నోళ్లు ఆశించినా వాళ్లకు ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చే ప్రసక్తే లేదని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి, తెల్దారుపల్లి, పోలేపల్లి ప్రాంతాల్లో బీటీ, సీసీ రోడ్లకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రజలు ఏరికోరి తెచ్చుకున్న ఇందిరమ్మ ప్రభుత్వానికి ఏడాదిన్నర పూర్తి కావొస్తుందని తెలిపారు. ఈ ఏడాదిన్నర కాలంలో మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రైతు భరోసా, సన్నాలకు బోనస్, రేషన్ షాపుల ద్వారా ఉచిత సన్నబియ్యం ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరి చేర్చామని పేర్కొన్నారు. ఇంకా అమలు చేయాల్సిన హామీలు కొన్ని ఉన్నాయని వాటన్నింటిని కూడా ఒక్కరోజు ఆలస్యమైనా అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లే సంక్షేమ పథకాలు ప్రజల దరిచేర్చడంలో కాస్త ఆలస్యమవుతుందని తెలిపారు. తొలి విడతలో ఇందిరమ్మ ఇండ్లను పేదవాళ్లలో బహుపేదవాళ్లకు ఇవ్వడం జరిగిందన్నారు. రెండు, మూడు, నాలుగు విడతలు కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు. ఇప్పుడు ఇళ్లు రాలేదని బాధపడొద్దని రాబోయే విడతల్లో వారికి ఖచ్చితంగా ఇచ్చే బాధ్యత తనదని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో వచ్చే ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసే వారికి ప్రజల ఆశీస్సులు అందించాలని కోరారు.

# శ్రీధర్ రెడ్డి ని సన్మానించిన చైర్మన్

మనప్రజాప్రతినిధి//దుబ్బాక:కూడ వెల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి శ్రీధర్ రెడ్డి ని సన్మానించిన చైర్మన్ ఊశయ్య రాజిరెడ్డి,దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.అక్బర్ పేట భూంపల్లి మండలంలోని శ్రీ కూడా వెల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారిగాఇటీవల బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్ రెడ్డి ని సన్మానించిన చైర్మన్ ఊశయ్య రాజిరెడ్డి పాలకవర్గం మరియు దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ రామలింగేశ్వర దేవాలయం దక్షిణ కాశీగా పిలవబడుతుందని ఆలయ అభివృద్ధికి నూతన ఈవో కృషి చేయాలని కోరారు.ఈ



కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లన్న వంశీచందర్ రెడ్డి, ఆలయ అర్చకులు సంకేత్ శర్మ, రాజు, డైరెక్టర్లు వెలుపుల యాదగిరి ముదిరాజ్, పుదోజి ప్రభాకర్ చారి, కడవెరుగు నాగరాజు, మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు షేర్ పల్లి స్వామి, ఎర్రోళ్ల స్వప్న బాలరాజు, బండారి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లన్న సురేందర్ రెడ్డి, కూతురి చందు, పల్లె సుధాకర్, దేవర మైపాల్ యాదవ్, ఎల్లన్న గారి మధుసూదన్ రెడ్డి, పల్లె ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# కూటమి రాకతో గ్రామాలు అభివృద్ధి బాట

గుంటూరు,సుద్దపల్లి జూన్ 9 (మన ప్రజా ప్రతినిధి) : ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసిన కూటమి ప్రభుత్వం పల్లెటూర్లను అభివృద్ధి బాట పట్టిస్తోంది. ప్రజా సంక్షేమ పథకాలను వడివడిగా అమలు చేస్తూనే గ్రామాల్లోని స్థానిక ప్రజలకు మౌలిక వసతులను కల్పిస్తోంది. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం సుద్దపల్లి గ్రామంలో పొన్నూరు శాసనసభ్యుడు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ నిర్మాణం పూర్తయిన రెండు సిసి రోడ్లను సోమవారం రిబ్బన్ కట్ చేసి నూతనంగా ప్రారంభించారు. మరో సీసీ రోడ్డుకు స్థానిక మండల



ప్రాథమికోన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే నరేంద్రకు సుద్దపల్లి గ్రామ ప్రజానీకం ఘన స్వాగతం పలికారు.తెదేపా నాయకులు, కార్యకర్తలు అధికార యంత్రాంగంతో ముందుకు కదిలిన నరేంద్ర. ప్రజలకు అభివాదం తెలుపుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# ప్రభుత్వ లక్ష్యం


## మహిళలను కోటీశ్వరులను చేయడమే

మప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా బ్యూరో:తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళా సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్ %ơ% గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ %ơ% గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క ,సి.ఎస్ కే.రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ , ఆర్డీవో రమాదేవి డిపిఓ యాదయ్య,సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈసందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని



-రాష్ట్ర పంచాయతీ రాజ్ %ơ% గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క.
-పెట్రోల్ పంప్ ఏర్పాటు అనువైన స్ధలాలను వెంటనే ఎంపిక చేయాలి.
-సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూములను 10 రోజుల్లో గుర్తించాలి.
-జూన్ 12 న పండగ వాతావరణం లో పాఠశాలల పున ప్రారంభం చేయాలి.
-బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క.

ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలలో మహిళా సంఘాలకు పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని ఈ మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశు భ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపు లలో చేర్పించాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సీ.ఎస్ కె.రామ కృష్ణా రావు మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో బడి బాట కార్యక్రమం నడుస్తుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభంలో తీసుకోవాల్సిన చర్యలు సంపూర్ణంగా చేపట్టాలని అన్నారు. విద్యార్థుల మీద, ఉపాధ్యాయుల జీతాలు పట్ల, పాఠశాలల మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, సంపూర్ణంగా వినియోగం లోకి రావాలని అన్నారు. 100 శాతం పిల్లలు బడులలో ఎన్ రొల్మెంట్ కల్గి ఉండాలని అన్నారు.బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు. 10వ తరగతి పూర్తిగా సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పై చదువులు చదివేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చోరవ చూపాలని సీ.ఎస్ సూచించారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏ.ఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన రోల్మెంట్ గురించి చర్చించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల పైగా విద్యార్థులు చదువుతున్నారని, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగు పర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం మరింత సమర్ధవంతంగా అమలు చేయాలని, దీని పై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సీ.ఎస్ ఆదేశించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొందించాలని పెట్టుకున్న లక్ష్యం నెరవేరాలంటే మహిళలను భాగస్వామ్యం చేయడం చాలా కీలకమని సీ.ఎస్ పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళల చే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. 110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని, వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని, కలెక్టర్ స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలని అన్నారు. నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని , అదే విధంగా అన్ని జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ అనుకూలంగా ఉన్న 6 నుంచి 10 గుంటల భూమి గుర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో, జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, వైద్య ఆరోగ్యశాఖ విభాగం సంబంధిత అధికారులు, తదితరులు

# మంత్రివర్గ విస్తరణలో బీసీలకు తీరని అన్యాయం



చిలుకూరు (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ) : బీసీ నేత ధనుంజయ నాయుడు తీవ్ర అసంతృప్తితెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ కూర్పులో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు సోమవారం నాడు ఆయన చిలుకూరు మండలం కేంద్రంలోని బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయం జరిగిన ఆ సంఘం మండల ఆఫీసు బేరర్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ప్రసంగిస్తూ.... రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గణ విస్తరణ పట్ల అదిగో.. ఇదిగో అంటూ కాలయాపన చేస్తూ ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణ చేసిందని తీరా చూస్తే మంత్రివర్గ విస్తరణలో జనాభా ప్రాతిపదికన తగు న్యాయం, సమన్యాయం జరగలేదని 56% ఉన్న బీసీలకు కేవలం ఒక్క మంత్రి పదవిని మాత్రమే ఇచ్చారని అది కూడా బీసీలలో అధిక జనాభా ఉన్న మున్నూరు కాపులకు మొండి చేయిచూపించి వారిని పరాభవం పాలు చేశారని, పాలకులు ఎవరైనా జెండాలు మారిన అజెండా మాత్రం ఒకటేనని బీసీలకు అన్యాయం చేయడమే అగ్రవర్ణాలకు వెన్నతో పెట్టిన విద్య అని ఇంకెంతకాలం బీసీలను మోసం చేస్తారని ఆయన ప్రశ్నించారు. నూతన మంత్రివర్గంలో మరో రెండు పదవులు పెంచి బీసీలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు సమావేశానికి బీసీహక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య అధ్యక్షత వహించగా జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను కాసాని అంజయ్య కొండా శివరాం కట్టెకోళ్ల రమేష్ గౌడ్ పోలేబోయిన రాములు పాల్గొన్నారు

# భర్తను చెప్పుతో కొట్టిన భార్య..



మనప్రజాప్రతినిధి// బెంగళూరు :రెండో పెళ్లికి సిద్ధమైన భర్తకు భార్య తగిన శిక్ష విధించింది. అందరూ చూస్తుండగానే పెళ్లి మండపానికి వెళ్లి చెప్పుతో కొట్టింది. కర్ణాటకలోని చిత్రదుర్గలో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది. ప్రస్తుతం అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ మధ్య కాలంలో పెళ్లి చేసుకోవడానికి అమ్మాయిలు దొరకడం కష్టంగా మారిన సంగతి తెలిసిందే. అలాంటి సమయంలో ఇక్కడ ఒక వ్యక్తి రెండో పెళ్లికి సిద్ధమయ్యాడు. ఇప్పటికే వివాహం చేసుకున్నప్పటికీ కట్నం కోసం దురాశతో మొదటి భార్యకు తెలియకుండా రెండో మ్యారేజ్ చేసుకోవడానికి రెడీ అయ్యాడు. కానీ అతడి ప్లాన్ బెడిసి కొట్టింది. ఈ విషయం అతని భార్యకు తెలియడంతో.. ఆమె పెళ్లి మండపానికి వెళ్లి అతన్ని అందరి ముందు చెప్పుతో కొట్టింది. ప్రస్తుతం అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పూర్తి వివరాల్లోకి వెళితే.. కట్నం కోసం సెకండ్ మ్యారేజ్ చిక్కమగళూరు జిల్లా అరసికెరెలోని తిప్పఘట్టకు చెందిన కార్తీక్ అనే వ్యక్తికి నాలుగేళ్ల క్రితం తనూజ అనే అమ్మాయితో వివాహం జరిగింది. అయితే అతడికి కట్నం ఆశ ఎక్కువవడంతో కార్తీక్ మొదటి భార్యకు తెలియకుండా రెండో పెళ్లికి సిద్ధమయ్యాడు. దీంతో కర్ణాటకలోని చిత్రదుర్గలోని కోటేనాడులోని గాయత్రి కల్యాణ మంటపంలో మ్యారేజ్ సెట్ చేశాడు.




# కల్లూరు క్లస్టర్ లో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం



నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ) :నేరేడుచర్ల మండలం లోని కల్లూరు క్లస్టర్ రైతు వేదికలో సోమవారం నాడు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమము నిర్వహించారు. వానకాలం వారిలో అధిక దిగుబడిల కోసం చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను గురించి అవగాహన కల్పించారు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రైతులు చీడపీడల సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించి ఖర్చు తగ్గించుకోవాలని భారతీయ వరి పరిశోధనా సంస్థ ప్రధాన శాస్త్రవేత్త సిహెచ్ పద్మావతి తెలిపారు. పచ్చి రొట్ట పంటల ప్రాధాన్యత గురించి కలుపు నివారణ కోసం పాటించవలసిన ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి చౌడు భూముల యాజమాన్యం గురించి కెవికె సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ డి.నరేష్ అవగాహన కల్పించారు. ఇస్కో డిస్టిక్ మేనేజర్ వెంకటేష్ ఎరువుల సమగ్ర యాజమాన్యం గురించి భూసార పరీక్ష ప్రాధాన్యత గురించి మరియు నానో యూరియా మరియు నానో %జూర్గా% వాడవలసిన పద్ధతుల గురించి రైతులకు వివరంగా తెలిపారు. ఎం ఏ ఓ షేక్ జావిద్ మోదీ పాతకలగురించి రైతుల రిజిస్ట్రేషన్ గురించి,వారి వద్ద లభించి వరి విత్తనాల గురించి తెలిపారు ముఖ్యంగా రైతులను బయట విడిగా దొరికే సీడ్ ను కొనవద్దు అని ప్రభుత్వ మరియు రిజిస్టర్ కంపెనీల సీడ్ ను కనుకోమని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వరి పరిశోధన సంస్థ మరియు కె.వికే శాస్త్రవేత్తలు ఏవో జావేద్ ఏఈఓ సంధ్య ఇఫ్కో మార్కెటింగ్ ఆఫీసర్ శరత్ మరియు రైతులు పాల్గొన్నారు.

# యోగ పైనా అవగాహన..... తిరుపతి జిల్లా పోలీస్.....



ప్రజా ప్రతినిధి... తిరుపతి జిల్లా :తిరుపతి జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలో యోగ అవగాహన ర్యాలీ నిర్వహించిన డీఎస్పీ ప్రసాద్.

తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాల మేరకు తిరుచానూరు పోలీస్ స్టేషన్ నుంచి తిరుచానూరు బ్రిడ్జ్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించిన డీఎస్పీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి అనారోగ్య సమస్యలు మైగ్రేన్ తలనొప్పి కీళ్ల నొప్పులు మనోవేదన నుంచి దూరం చేస్తుంది అందరూ కూడా తమ ఆరోగ్యం కోసం యోగాని ఈరోజు చేస్తే మంచిదని తెలిపారు ఈ కార్యక్రమంలో తిరుచానూరు సిఐ సునీల్ కుమార్. ఎస్సై జగన్నాథం. ఎస్సైసాయినాథ్ చౌదరి. ఎస్సై అరుణ. తిరుచానూరు పోలీస్ సిబ్బందితోపాటు ప్రజలందరూ కూడా పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సు



సదాశివపేట జోన్ 9 (ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక) : సోమవారం రోజు సూరారం గ్రామంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీ మొగ్గదుం పటేల్ అన్నారు సోమవారం సదాశివపేట మండలంలోని సూరారం గ్రామంలో నిర్వహించిన సదస్సులో పాల్గొని రైతులకు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తాసిల్దార్ బాలరాజ్ సమస్యలపై వినతులు సేకరించి పరిష్కార మార్గం చూపుతామన్నారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఆర్ఐ లింగం ప్రమీల ఫీల్డ్ అసిస్టెంట్ రాజు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ

జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ, గ్రామాన ఘనంగా నిర్వహించాలి ఈరోజు 09-06-25 నాడు స్థానిక కోదాడ నియోజకవర్గ కేంద్రం వర్తక సంఘం భవన్ లో కోదాడ నియోజకవర్గ స్థాయి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ సభా అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ సూర్యాపేట జిల్లా ఇన్చార్జి పాల్గొని మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈ నెల రోజులపాటు నూతన గ్రామ కమిటీలను, సంస్థాగతంగా బలోపేతం చేస్తూ, ఎమ్మార్పీఎస్ గద్దెలను ఏర్పాటు చేసుకొని జులై 7న జరిగే 31 వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా పెద్ద ఎత్తున మన జాతి తో పాటు అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేసి ఘనంగా గ్రామ, గ్రామాన జరపాలని పిలుపునిచ్చారుఅనంతరం జిల్లా ఇన్చార్జి నాయకులు ఘన సన్మానం చేయడం జరిగినది